



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 3 సెప్టెంబర్ 2025 పేజీలు 13


## ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : రంగారెడ్డి జిల్లా పరిధి లోగల అన్ని గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదే శానుసారం మంగ శవారం నాడు ఫైనల్ పోలింగ్ స్టేషన్ల వివ రాలు, మరియు గ్రామ పంచాయతీ ఓటర్ లిస్టులు పబ్లిష్ చేయడం జరిగిందని, ప్రజల నుండి, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి అభ్యంతరాలు స్వీకరించి, పరిశీలించి డిస్పోజ్ చేయడమైనదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తరువాత గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా మరియు తుది గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ల వివరాల జాబితా పబ్లిష్ చేయడమైనదని, అదే విధంగా చనిపోయిన ఓటర్ల జాబితా, డబుల్ ఓటర్స్ జాబితా మరియు డూప్లికేట్ ఓటర్స్ జాబితా తయారు చేసి తదుపరి చర్యల నిమిత్తము సంబంధిత తహసిల్దార్లకు పంపనైనది. ఈ ఓటర్స్ కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అప్డేట్ చేయబడుతాయని తెలిపారు. 3000లకు పైన చనిపోయిన, డబుల్ ఓటర్ల వివరాల జాబితాను ఎంపిడిఓలు తయారు చేసి సంబంధిత తహసిల్దార్ లకు ఇవ్వడం జరిగిందని, ఇవి ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్



**-ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02)ః పేదల హృదాయాల్లో చరగని ముద్ర వేసుకున్న మహానేత వైఎస్సార్ అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. దివంగత వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదవాడికి ధైర్యం ఇచ్చిన ప్రజానాయకుడు వైఎస్సార్ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ప్రతి పేదవాడి ఇంటికి ఏదో ఒకటి చేరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజురియింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, పావలా వడ్డి రుణాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇలాంటి పథకాలు తెలంగాణ మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమలలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కాసుల రమేష్‌గౌడ్, పడాల ప్రభాకర్, భీమయ్య, పాండు, రాజశేఖర్, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, చేవెళ్ల సొసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్, మహేందర్, ఆశోక్, రవీందర్, మాణిక్యం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బషీర్‌బాయ్ కుంట కట్టకు గండి...

- వృధాగా పోతున్న సాగునీరు
- మరమ్మతులు చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు రైతుల వినతి





పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః
ఇరువై రోజుల నుండి అడప దడప కురుస్తున్న భారీ వర్షాలకు వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయి కుంట కట్టకు గండి పడింది. ప్రతి నిత్యం బషీర్‌బాయి కుంటలో సాగు నీరు తగ్గడంతో గమనించిన ఆయకట్టు రైతులు రెండు రోజుల నుండి చెరువు కట్టను పరిశీలించగా ఓ ప్రాతంలో కట్టకు గండి పడి నీరు పోతున్న విషయంను గమనించారు. వెంటనే తండా వాసులు , రైతులు ఇరిగేషన్, రెవెన్యూ ఈ విషయాన్ని అధికారులకు సమాచారం అందచేశారు. మంగళవారం పెద్దేముల్ మండల ఇరిగేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్ మారేపల్లితండా బషీర్‌బాయి కుంటకు వచ్చి చెరువు కట్టను పరిశీలించాడు. ఎన్ని రోజుల నుండి సాగు నీరు వృధా పోతుంది, మిగతా 3లో

## మహిళలకు శిక్షణ

**- ఉపాధి అవకాశాలపై కలెక్టర్ మను చౌదరి సూచనలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ మరియు అక్షయ విద్యా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మహిళలకు పాజిటివ్‌గా ఆలోచిస్తూ ఎన్ని కష్టాలనైనా నవ్వుతూ అధిగమించి, ఉన్నంతలో తృప్తిగా జీవించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు.

మంగళవారం కూకట్ పల్లి లో ఎల్లమ్మ బండలోని అక్షయ విద్యా ఫౌండేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని సూచించారు. అందుకు అవసరమైన మార్గనిర్దేశం, సహాయ సహకారాలను తప్పకుండా అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. మిగతా 3లో

# సిగ్గు సిగ్గు.. కాంగ్రెస్, బిజెపి పార్టీల కుట్రలు నశించాలి...



▶▶ వాడెవడు వీడెవడు కేసీఆర్ కు అడ్డేవడు.. ▶▶ కాళ్ళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ జీవధార.. మాజీ మంత్రి సబితా రెడ్డి ▶▶ నల్ల బ్యాడ్జీలతో, నల్లజెండలతో ధర్నా నిరసన ▶▶ రాజకీయాలన్ని అగ్ని జ్వాలలై బగ్గుమన్న గులాబీ దండు ▶▶ మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02 ): మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కేసిఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు... కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలినీ, కాళ్ళేశ్వరం తెలంగాణ జీవధార అని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో, నల్ల జెండాలతో నిరసన ధర్నా కార్యక్రమంలో ఆమె పలువురు నేతులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై, కెసిఆర్ జిందాబాద్, సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును బద్నామ్ చేసేందుకే కాళ్ళేశ్వరం పై వేసిన ఘోష్ కమిషన్ పైన అగ్ని జ్వాలలై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు అని పేర్కొన్నారు. నల్ల బ్యాడ్జీలతో, నల్ల జెండాలతో ధర్నా నిరసన తెలియజేస్తూ కాళ్ళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష పూరితంగా ఉన్నాయని ఆమె అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీ ఎం డౌన్ డౌన్, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పై కేసులు సిగ్గు సిగ్గు... వాడెవడు వీడెవడు కేసీఆర్ కు అడ్డు ఎవడు...?, ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్ పై కేసులు సిగ్గు సిగ్గు.. కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. జిల్లెల్లగూడ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, రాష్ట్రంలో కాంగ్రెస్ అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. కాళ్ళేశ్వరం అంటే మేడిగడ్డ ఒకటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివిలేని తనానికి నిదర్శనం అని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాల్సివి కాళ్ళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు 21 పంప్ హౌస్ లు, 203 కిలోమీటర్ల సోరంగాలు 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ తోపాటు 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్ 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ కలిగిన 530 మీటర్ల ఎంతుకు లిఫ్ట్, రెండు వందల నలభై టీఎంసీల ఉపయోగంతో వీటిన్నింటి సమాహారం కాళేశ్వరం అని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీధర్, చిలకమర్తి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్కాల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలకు బిఆర్ఎస్ నిరసనగా దీక్ష...

▶▶ సిబిఐ ని అడ్డుపెట్టుకొని స్థానిక సంస్థలను గెలవలేరు ▶▶ ప్రజా సమస్యలను దారి మళ్లించడానికి కాంగ్రెస్ ఈ కుట్రలు ▶▶ వరదలతో రాష్ట్రం అతలాకుతలమవుతుంది రైతులకు యూరియా దొరకడం లేదు ▶▶ స్థానిక సంస్థల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది : దారెడ్డి వెంకట్ రెడ్డి కొంపల్లి అనంతరెడ్డి





మొయినాబాద్ మేజర్ న్యూస్ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం డిపాజిట్ గల్లంతవుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నాయకుడిపై రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఆరోపించారు సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంక రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో బిఆర్ఎస్ నాయకుడు అవినీతికి పాల్పడ్డాడని అందుకు సిబిఐ విచారించాలని ఆమోదం తెలపడంతో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు అందులో భాగంగా మొయినాబాద్ చౌరస్తాలోని జయశంకర్ విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేసి రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం డిపాజిట్ కోల్పోతుందన్న భయంతోనే బీఆర్ఎస్ పై కుట్రలు చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకుని విచారించాలని సిబిఐ ని కోరుతుందని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు కానీ పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలను పక్కనపెట్టి తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కుట్రలు చేయడం సమంజసం కాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగితే ప్రజలు ఎంత కలిగి కొడతారని తెలిపారు ఓపక్క వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే రైతులకు యూరియా లేక రాత్రింబగళ్లు రైతు వేదికల వద్ద పడికాపలు కాసి ప్రాణాలు వదులుతున్న పట్టించుకోని అసమర్థత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులే గెలవడం తధ్యమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ గెలుపును ఎవరో ఆపలేరు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎండి రాహుఫ్ జవంత్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ నరోత్తమ రెడ్డి మాజీ ఎంపీటీసీ మొంద్ర రవి మోర శ్రీను మాజీ పిఎస్సీ ఎస్సీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డప్పు రాజు లీగల్సెల్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు షాబాద్ ప్రవీణ్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పరమేష్ సీనియర్ నాయకులు రవి యాదవ్ ఆంజనేయులు గౌడ్ విష్ణు గౌడ్ తిరుపతి రెడ్డి సునీల్ భాస్కర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 2): కొందుర్గు మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీలో, భగత్‌సింగ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గౌడ్స్ కాలనీలోని వినాయకుడికి ఏడోరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్, బుచ్చయ్య గౌడ్, జి నరేందర్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, సాయి, చిన్న రాజు గౌడ్, సురేందర్ గౌడ్, అమృతయ్య గౌడ్, ప్రవీణ్ గౌడ్, కావలి యాదయ్య, బోయ శంకర్, ఈసరి సత్యనారాయణ, ఉరడి నర్సింలు, కావలి ప్రవీణ్, కొమరబండ శ్రీశైలం, జి సుదర్శన్ గౌడ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**జిల్లేడు గ్రామములో నేనున్నానని ముందుకొచ్చి న కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిధర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:2): మండల పరిధిలోని జిల్లేడు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఎంతో ప్రమాద కరంగా దాని చుట్టూ పెద్ద పెద్ద కంప చెట్లను సోమవారం నాడు ఆ గ్రామస్థులు అతని దృష్టికి తీసుకుని వెళ్లి తెలియచేశారు. బేక్కం శశిధర్ వెంటనే స్పందించి జే సి బీ నీ పంపించి ఆ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్ల ను తొలగించి నందుకు గ్రామ ఎస్సీ లు బేక్క ము శశిధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ఏళ్లేస్వర్, కావాలి యాదయ్య, వెంకటేశ్, మాసు ల సత్యయ్యా, మహేశ్, జంగయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 2): కాళేశ్వరం ప్రాజేక్టులోజరిగిన అవినీతి వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరింది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఇందులో భాగంగానే ధర్నా కార్యక్రమానికి ముందస్తు అనుమతి తీసుకోకపోవడం, ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించారనే నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటు 20మందికి పైగా బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.

**పార్టీ నుంచి కవిత సస్పెండ్ నిర్ణయాన్ని స్వాగతీస్తున్నాం : మండల గోపాల్**



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 2): బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్ నిర్ణయం పార్టీ శ్రేయస్సు, కార్యకర్తల బాగోగులు దృష్టిలో ఉంచుకొనే నిర్ణయం తీసుకుంటారని, గత కొంత కాలంగా కవిత తీరు పై అసంతృప్తి నేపథ్యంలో కవితను మంగళవారం బి ఆర్ ఎస్ నుంచి సస్పెండ్ చేయడం స్వాగతిస్తున్నామని బి ఆర్ ఎస్ యాచారం మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడు మండల గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ... పార్టీకి నష్టం చేసే ఏ కార్యక్రమాలైనా ఎవరు చేసినా ఎంతటి వారు చేసినా సహించేది లేదని, పేగు బంధం కంటే పార్టీ గొప్పదని కవిత సస్పెండ్ తో నిరూపణ అయిందని అన్నారు. కే సీ ఆర్ గతం లోనే చెప్పారు బి ఆర్ ఎస్ అంటే తెలంగాణ 4 కోట్ల పైగా ఉన్న తెలంగాణ ప్రజల పార్టీ, పార్టీ లో తప్పు చేస్తే ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉంటుందని, పార్టీ వ్యతిరేక పనులు చేస్తే ఎంతటి వారు అయినా తెలంగాణ ప్రజలు శిక్ష విధిస్తారని, కవిత సస్పెండ్ తో నిరూపణ అయిందని అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్దపడ్డాడు, నేడు పార్టీ కోసం కన్న బిడ్డను వదులుకున్న గొప్ప నాయకుడు కెసిఆర్ అని అన్నారు.

# బషీర్‌బాయ్ కుంట కట్టకు గండి...



**మొదటిపేజీ తరువాయి...** గతంలో కుంటకు గండి పడిందా... ఇదే మొదటి సారా, ఇక్కడనే కాకుండా ఇంక ఎక్కడైన గండి పడిందా అని తండా వాసులు, రైతులు మాజీ సర్పంచ్ పాండునాయక్, శ్రీనివాస్,పాండు, అంబుదాస్, సంతోష్, హేమ్యానాయక్, రాముతో పాటు పలువురు అడుగగా ఇదే మొదటి సారని రైతులు తెలియచేశారు. వెంటనే కట్టకు పడిన గండికి త్వరలో మరమ్మత్తులు చేయాలని తండా రైతులు అధికారిని కోరగా, ఈ విషయాన్ని ఇరిగేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరల్లో మరమ్మత్తులు జరిగేల చుస్తానన్నారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌ను మారేపల్లితండాకు పంపించి పరిశీలించడం జరుగుతుందని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటప్రసాద్ తెలియచేశారు. పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయ్ కుంట సుమారు 12 ఎరకాల విస్థీర్ణం, సుమారు 42 ఎకరాల పంటకు సాగు నీరు అందిస్తుందని ఇరిగేషన్ అధికారుల ద్వార తెలసింది. గతంలో ఎన్నడు బషీర్‌బాయి కుంటకు ఏలాంటి గండి పడలేదని, ఇది పడటం మొదటి సారని ఆయకట్టు రైతులు అంటున్నారు.ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి గండి పడిన బషీర్‌బాయి కుంటకు నిధులు మంజురు చేసి వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు. లేదా వరి పంటలు చివరి సమయంలో నీరు అందక ఎండి పోయే పరిస్థితి ఉందని రైతులు అంటున్నారు. ఇరిగేషన్ వర్క్ ఇన్ప్‌పెక్టర్‌తో పాటు గ్రామ పంచాయతి కార్యదర్శి ఆసియా సుల్తాన ఉన్నారు.

# మహిళలకు శిక్షణ



**మొదటిపేజీ తరువాయి...**మహిళలందరూ స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి సంఘాలలో చేరితే మెప్మా ద్వారా ఉపాధి అవకాశాలు మరింత లభిస్తాయని, సంఘాలుగా ఏర్పడితే భవిష్యత్తులో విద్యార్థులకు యూనిఫాంలు కుట్టే పనిని కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. శిక్షణ కేంద్రానికి అవసరమైన ఎక్విప్మెంట్ కోసం అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరువాత బాచుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న పెద్ద రాళ్లతో నిండిన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, వాటిని తొలగించి స్థలాన్ని లెవలింగ్ చేయించేందుకు ప్రహరీ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలు పంపాలని ఈడబ్ల్యూఐడీసీ ఇఈ రామ్‌కుమార్ ను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలకు అవసరమైన అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతుల కోసం అంచనాలు తయారు చేసి తనకు పంపాలని డీఈవో ఐ. విజయకుమారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, అక్షయ విద్యా ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్, ఎన్జీవో అడ్వైజర్ అరుంధతి, అకాడమిక్ హెడ్ శ్రీదేవి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హైమా, శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ పర్యటనలో డీఈవో విజయకుమారి, బాచుపల్లి ఎమ్మార్వోతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.



## వివేకానంద యూత్ అసోసియేషన్‌కు సౌండ్ బాక్స్ అందజేసిన యుగేందర్ రెడ్డి




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 02):పోచారంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ కు పోచారం మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకిటి యుగేందర్ రెడ్డి సౌండ్ బాక్స్ లను బహుకరించారు. వివేకానంద యూత్ అసోసియేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని యుగేందర్ ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు హనుమంత్, రాజు, శ్యామ్, రాజు, నవీన్, నరసింహ, సురేష్, ఉపేందర్, కౌశిక్ పాల్గొన్నారు.

## చాకల్ పల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



చౌడాపూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్,రాములు,బాల్ రాజు,వెంకటయ్య వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తను చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ్,చెన్నయ్య, బాలయ్య,రవి,మైబు, హన్మంత్,అంజయ్య,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ యూత్ గణపయ్యను దర్శించుకున్న సిఐలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 02):ఘట్‌కేసర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎస్ఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడిని సభ్యుడు పల్లె విజయ్ గౌడ్ ఆహ్వానం మేరకు ఘట్‌కేసర్, పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సీఐలు బాలస్వామి, రాజు, ఎస్సై ప్రభాకర్ రెడ్డి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణగౌడ్, నాయకులు కందకట్ల రాధాకృష్ణారెడ్డి, పల్లె సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## ఘట్‌కేసర్‌లో వైయస్సార్ కు వేముల మహేష్ గౌడ్ ఘన నివాళి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 02):ఘట్‌కేసర్ కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా
మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ పాల్గొని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి జనహృదయనేతగా వైయస్సార్ నిలిచారని మహేష్ గౌడ్ ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, నాయకులు కొంతం అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ అసోసియేషన్ వినాయక లడ్డు వేళంపాటలో 62వేలకు దక్కించుకున్న మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్ ఖాన్ గూడ పరిధిలోని హనుమాన్ నగర్ అసోసియేషన్ వినాయక మండపంలోని వినాయక లడ్డు వేళం పాట మంగళవారం నిర్వహించారు. ఈ లడ్డును ఇస్మాయిల్ ఖాన్ గూడ మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ వినాయక లడ్డును 62,006 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కమిటీలకు ఉచితంగా లడ్డు పంపిణీ



వికారాబాద్ డెస్క్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):కుల్కచర్ల మండలంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు కుల్కచర్ల గ్రామానికి చెందిన నీరటి సంజీవ్ మంగళవారం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉచితంగా ఉత్సవ కమిటీ సభ్యులకు లడ్డూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమాలు పాల్గొనడం వల్ల మానసిక ధైర్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవా కమిటీ సభ్యులు గాదె మహిపాల్, పంతుల శివ సంతోష్, శ్రీకాంత్ రావు, రాంరెడ్డి, తిరుపతయ్య, విజయ్ పాల్గొన్నారు.

## వినాయకుడికి కుంకుమార్చన చేసిన కాలనీవాసులు...



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):న్యూ కలెక్టరేట్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని మంటపం ఆవరణలో మంగళవారం కాలనీవాసులందరూ కలిసి స్వామివారికి కుంకుమార్చన తో పూజాలు చేసి బొజ్జ గణపయ్యకు పలు రకాల నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని అయ్యవారు అఖిల్ పంతులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కక్ష సాధింపుతోనే కాళేశ్వరంపై కాంగ్రెస్ నిందలు

▶▶ మోడి,చంద్రబాబు ఆదేశాల మేరకే సీబిఐ విచారణ ▶▶ నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 02): బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కక్ష్యసాధింపుతోనే కాళేశ్వరంపై నిందలు వేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. మంగళవారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులపై కాంగ్రెస్ పార్టీ పెట్టిన అక్రమ సీబీఐ కేసులకు నిరసనగా వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మేల్యే సబితారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బుద్ది ప్రసాదించాలని గణపతిని వేడుకున్నారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్‌లు పాల్గొని మాట్లాడుతూ...బీజేపీ జేబు సంస్థ సీబీఐ అన్న రేవంత్‌రెడ్డి నేడు ఏవిధంగా కాళేశ్వరం అవినీతి జరిగిందని సీబీఐ కేసు ఎందుకు అప్పగించారన్నారు. అక్కడ బీజేపీని రాహుల్ గాంధీ దుయ్యబడితే ఇక్కడ రేవంత్‌రెడ్డి ఏమో బడే భాయ్ నరేంద్రమోడి పొగడ్తలు చేస్తూ కేసీఆర్‌పై అక్రమ కేసులకు తెరలేపారని అన్నారు. ప్రధాని మోడి, గురువు చంద్రబాబు డైరెక్షన్‌లో సీబిఐ విచారణకు కాంగ్రెస్ పార్టీ ఉసికొల్పుతుందని ఆరోపించారు.

జస్టీస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక తప్పుల తడక ఉందని, అసెంబ్లీ హరీష్ రావుకు సమయం ఇవ్వకుండా సీఎం మొదలు పెట్టి మంత్రులు, విప్‌లు అడ్డుకున్నారని దుయ్యబట్టారు. కుంగిన పిల్లర్లను రిపేర్లు చేయకుండా కేసీఆర్‌ను బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త నాటకాలను తెర లేపుతున్నారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను బొంద పెట్టడం కాయమని హెచ్చరించారు.కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, రాములు, ఇందిరా దేవేందర్, జిల్లా బ్యాంక్ డైరెక్టర్ పొట్టి ఆనంద్,ఎస్.శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాసుల రామకృష్ణ రెడ్డి, జ్యోతి చంద్రశేఖర్, బాబు, యాదయ్య,గణేష్, అనుబంధ సంఘాలు అధ్యక్షులు సామయ్య, దీక్షిత్‌రెడ్డి, మాణిక్యం, బర్కం వెంకటేష్, ఎండి అలీ,నవీన్, మాజీ డైరెక్టర్లు సామ ప్రకాష్‌రెడ్డి, దేవీలాల్ నాయక్, పారిజాతం, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ,సంజీవ,జైపాల్, అంజయ్య, తిరుపతయ్య, హనమంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎడ్ల ఉదయ్,ఉమాకాంత్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, జంగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కేసు సిబిఐకు అప్పగించడంపై ఆగ్రహించిన నార్సింగి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని సీబీఐ కు అప్పగించడంపై నార్సింగ్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం విష్ణువర్ధన్ రెడ్డి నార్సింగి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధన కొరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు ను పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. నేడు తెలంగాణలో రైతంగం సుభిక్షంగా ఉన్నారంటే అది కెసిఆర్ గనితే అని అన్నారు. అలాంటి మహా నాయకుడు అవినీతి చేశారని ఆయనపై సిబిఐ విచారణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ప్రజలను అవమానపరిచినట్లేనని ఉద్ఘాటించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ధర్నాలు నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్,రవి యాదవ్, వరద చారి, మంచిరేవుల ముత్యాలన్న,మల్లేష్,ఉదయ్ కుమార్,క్రాంతికుమార్, ప్రసాద్,రజనీకాంత్, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, నరసింహ, మహేష్ చిరంజీవి, గణేష్ రెడ్డి ,మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి ,సంతోష్ ,స్వామి, మహేందర్, దర్శన్, మల్లేష్, ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్,నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): చేవెళ్ల రైతు బజారులో వ్యాపారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల రైతు బజారులో మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేస్తున్న పనులను మంగళవారం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.... రైతు బజారులో మార్కెట్ కమిటీ పాలకవర్గం కరెంట్ సమస్యను పరిష్కరించడం అభినందనీయమన్నారు. రైతు బజారులో కూరగాయలు, పండ్లు, పూలు అమ్ముకునే రైతులు, చిరువ్యాపారులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు, నీటి సౌకర్యం వంటివి కల్పించాలని సూచించారు. కూరగాయలు, పండ్లు, పూలు కొనుగోలు చేసేందుకు వచ్చే వినియోగదారులకు పార్కింగ్ సౌకర్యం లేన్నందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. వర్షకాలంలో చిన్నపాటి వర్షానికే రైతుబజారు బురదగా మారడంతో వినియోగదారులు రైతు బజారుల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుబజారులోకి వెళ్లేందుకు మట్టి పోయించి ఇబ్బందులను తొలగించాలని, రైతుబజారు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. వారి వెంట నాయకులు ఆశోక్, గణేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వినాయక మండపంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):వినాయక నవరాత్రులను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో మహారాజా గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన వినాయక మండపంలో సామాజిక సంఘకర్త ఘనాటే రాజు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలకు వెలకట్టలేమని అన్నారు. వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వినాయక మండపంలో కార్మికులను సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ, జయమ్మ, అండాలు, భూదేవి, అరుణ తదితరులు ఉన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు2): మహేశ్వరం మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామలలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రాహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళురిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లే కుమార్, రాజు నాయక్,కటికల మైసయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా విడుదల చేసిన ఎంపీడీవో



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 2): మహేశ్వరం మండలానికి చెందిన అన్ని గ్రామ పంచాయితీల ముసాయిదా తుది జాబితాను ఎంపీడీవో శైలజరెడ్డి విడుదల చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాయలంలో నోటీసు బోర్డులో తుది ఓటర్ల జాబితా ప్రదర్శించారు.

## నేడు పిఏసిఎస్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

★ సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య ★ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ నేడు పీఏసిఎస్ భవనం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి రావుల జంగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావునా పార్టీ మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## వైకుంఠధామంలో సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): కేశంపేట మండలం వేములనర్వ వైకుంఠధామంలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు మంగళవారం తాసీల్దార్ ఆజం అలీ, ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డిలకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. వైకుంఠధామంలోంచి వర్షపు నీరు బయటకు వెళ్ళకుండా పక్కనే పొలం కొన్న కొందరు వ్యాపారులు మట్టిని అడ్డంగా పోయడంతో గ్రామంలో చనిపోయిన వ్యక్తులను వైకుంఠధామానికి తీసుకువెళ్ళేందుకు వీలు లేకుండా ఉందని, మట్టిని పోసిన వ్యక్తులను సమస్య పరిష్కరించాలని కోరిన పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విషయంపై అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, చిర్ర శ్రీను, దాసు నాయక్, రాఘవేందర్, శ్రీకాంత్, శ్రీశైలం, చిర్ర ఎల్లయ్య, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 2): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల హృదయాలను గెలిచారని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో వైఎస్సార్ లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. ప్రజల కలల సాకారం కోసం ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల%-%మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాండూరులో బగ్గుమన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## అంబేద్కర్ చౌక్ లో ధర్నా చేసిన నేతలు

తాండూరు ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 2):తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్, బీజేపీ, పార్టీ లు కుట్ర పన్ని బి ఆర్ ఎస్ పార్టీ ని టార్గెట్ చేస్తున్నాయి అని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు బగ్గుమన్నారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నాడు తాండూరు టౌన్ లోని అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా కు దిగారు. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీ శైల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ శైల్ రెడ్డి మాట్లాడుతూ..... బుటకపు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇచ్చిన హామీలను పక్కన బెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తుంది అని మండి పడ్డారు. అబద్దాల మాటలతో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అని అన్నారు కాళేశ్వరం పై పీసీ ఘోష్ రిపోర్టు పచ్చి బుటకం అని అన్నారు. హైకోర్టు లో కూడా ప్రభుత్వం కు చుక్కే దురైంది అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కు గా ఉన్నారు అని అన్నారు. ప్రజల తరపున బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుంది అని శ్రీ శైల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి,



నర్సిములు, శ్రీనివాస్ చారి, వీరేందర్ రెడ్డి, రామ లింగ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఇర్షాద్, సలీం, వరాల శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ధర్నా చేస్తున్న నేతలను టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకొని వదిలేశారు.

# మారేపల్లితండా బషీర్‌బాయి కుంటను కాపాడండి సార్ ...

- కుంట పక్కన తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు
- మారేపల్లితండా రైతుల వినతి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయి కుంటను కాపాడాలంటూ మంగళవారం తండా రైతులు ఇరిగేషన్ అధికారులకు విన్న వించారు. బషీర్‌బాయి కుంట పక్కన కట్టకు ఆనుకోని జేసీబీల ద్వార తవ్వడంతో కుంటకు గండి పడే ప్రమాదంగా ఉందని, వెంటనే మరమ్మత్తులు చేసి తవ్విన వారి పై చర్యలు తీసుకోని రైతులు అధికారులను కోరారు. వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి దానిపై విచారణ చేసి బాగుచేయాలని, రైతులకు న్యాయం జరిగేల చుడాలని మారేపల్లితండా మాజీ సర్పంచ్ పాండు నాయక్‌తో పాటు రైతులు శ్రీనివాస్,పాండు, అంబుదాస్, సంతోష్,హేమ్యానాయక్, రాముతో పాటు పలువురు ఇరిగేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్‌కు కోరారు. బషీర్‌బాయి కుంటను పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని తప్పకుండా డీఈకి తెలియచేస్తానని వర్క్ ఇన్స్ పెక్టర్ తెలియచేశారు. ఈ విషయాన్ని పెద్దేముల్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటప్రసాద్‌కు లికిత పూర్వకంగా పిర్యాదు చేస్తామని రైతులు చెప్పారు. అదే విదంగా కుంట పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కూడ అక్రమన జరిగిందని, దానిపై కూడ విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. కంట పక్కన తవ్విన గుంతలను నిర్లక్ష్యం చేస్తే రాబోవు రోజుల్లో బషీర్‌బాయి కుంటకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరారు. వారితో పాటు పంచాయతి కార్యదర్శి ఉన్నారు. ఈ బషీర్‌బాయి కుంట ద్వార సుమారు 20 నుండి 30 మంది రైతులకు ఎంతో లాభం ఉందని, అదేవిదంగా పాడి రైతులకు కూడ ఎంతో లాభం ఉందని రైతులు తెలియచేశారు.

# కాలేశ్వరంపై ఇచ్చిన ఘోష్ కమిషన్ దొంగ కమిషన్, ఫేక్ కమిషన్

## ★ మండల పార్టీ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం

బంటారం మండల్ (సెప్టెంబర్ 02)ః వికారాబాద్ జిల్లా బంటారం మండల్ టీఆర్ఎస్ పార్టీ ప్రెసెంట్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో బంటారం మండల్ బస్టాండ్ రోడ్డు పైన కాలేశ్వరం ప్రాజెక్టుపై గోష్ వేసిన కమిషన్ ఫేక్ కమిషన్ అని దొంగ కమిషన్ అని కాళేశ్వరం పై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసనతెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం బంటారం 'మండల్ కెసిఆర్ నిర్మించిన తెలంగాణ జీవనధారు కాలేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ దొంగ కమిషన్, కాలేశ్వరం పై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ బైఠాయించి ధర్నాచేశారు. ఈ సందర్భంగా రైతుబంధు మండల అధ్యక్షుడు మాజీ ప్రెసెంట్ ఖాజా పాషా మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి దేశ ప్రధాని



నరేంద్ర మోడీ లు కేసీఆర్ పై కుట్ర మందుతున్నారని అందులో భాగంగానే కాళేశ్వరం నివేదికను సిబిఐ కి అప్పగించే కుట్ర చేస్తున్నారని తెలిపారు దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ★ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్,గ్రామస్తులు గోపాల్,మహేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుని మృతి విషాదకరం

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02)ః దోమ మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్కన్న బుచ్చిరెడ్డి (82) మృతి విషాద కరమనీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన మామిడి తోటలో కాలు జారీ కింద పడి ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్నీ తెలుసుకున్న మహేష్ రెడ్డి మంగళవారం ఉదయం దోమ గ్రామానికి వచ్చి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘటన విషయం మృతుని కుమారులు చుక్కన్న శివ భాస్కర్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కె.రాజిరెడ్డి, బీ.లక్ష్మయ్య, దొడ్ల రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఆశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**-డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి -మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ -పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య**



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంతారంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పథకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, స్థానిక నాయకులు జలీల్, కృష్ణయ్య, విజయ్, సాయిలు రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సరికాదు

**-కేసీఆర్‌పై విచారణ అంటే తెలంగాణను అవమానపర్చడమే -డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు విమర్శలు చేస్తున్నాయని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పిలుపుమేరకు చేవెళ్లలో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించి సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు విమర్శలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్‌పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానపర్చినట్లేనన్నారు. ఘోష్ కమీషన్ ఇచ్చిన నివేధిక తప్పుల తడకగా ఉందని, కేసీఆర్ రైతులకు ఉపయోగపడే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్‌కి తరలించడానికి చంద్రబాబు శిష్యుడు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, కేసీఆర్‌ను బద్నాం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి రోజుకో మాట మాట్లాడుతుందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై ఎన్ని కుట్రలు చేసిన ఎదురుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న సీఐ భూపాల్‌శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, సిబ్బంది బీఆర్ఎస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు దేశమోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు శేరి శివారెడ్డి, ఎన్ను జంగారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు వనం మహేందర్‌రెడ్డి, శేరి రాజు, వంగా శ్రీధర్‌రెడ్డి, గోనె కరుణాకర్‌రెడ్డి, ఆరీఫ్, దండు సత్తి, మాణిక్యరెడ్డి, మాధవ్‌రెడ్డి, భాస్కర్, మహేందర్, కృష్ణారెడ్డి,వితలయ్య, శంకరయ్య, వెంకటేష్, రాంప్రసాద్, మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, కృష్ణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# అధ్వాన్న స్థితిలో ఎస్సీ బాలుర వసతి గృహం

**★ నూతన భవనం నిర్మాణం చేపట్టాలని సీపీఎం నాయకుల డిమాండ్**



కందుకూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 02): పేద విద్యార్థులు చదువుతున్న వసతిగృహంలో సమస్యలు వెంటాడుతున్నాయి. కందుకూరు మండలం నేదునూరులో ఎస్సీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరిందని సీపీఎం నాయకులు మంగళవారం సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేదునూరు గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య ఆధ్వర్యంలో
మండల కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకగళ్ల కుమార్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలుర హస్టల్ శిథిలావస్థకు చేరిందని, పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని వర్షాకాంలో నీరు కారుతున్నాయని తెలిపారు.అక్కడ విద్యార్థులు ప్రాణాలు చేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని పేర్కొన్నారు. బాత్‌రూమ్‌లు శుభ్రంగా లేవని, బ్లీచింగ్ ఫౌడర్, ఫినాయిల్ కూడా చల్లడం లేదని ఆవేదన చెందారు. కాంఫౌండ్ వాల్ లోపల పెద్ద మురుగు గుంత ఉందని, ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రభలించి ప్రజలు అనారోగ్యం పాలువుతున్నారని, విద్యార్థుల పరిస్థితి ఏట్లా ఉంటుందని ప్రశ్నించారు. శిథిలావస్థలో ఉన్న భవనంపై జిల్లా కలెక్టర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని, వసతి గృహం సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉన్ని సాయిలు, మాజీ వార్డు సభ్యులు వంగూరు యాదయ్య, నాయకులు కె.రాములు, ఎండి జాఫర్ బేగ్, మైసయ్య, చెన్నయ్య, రాములు, కె.శ్రీనివాస్, శంకరయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 2): ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహే శ్వరం కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు బోధనకై అతిధి అధ్యాపక పోస్టుల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పై సబ్జెక్టులో బోధన చేయుటకు పీజీ లో 55% మార్కులు, ఎస్సీ ఎస్టీ లకు 50% మార్కులు కల్గి ఉండాలి. పీహెచ్డీ, ఎన్ఈటి, ఎస్ఈటి బోధనానుభవం కల్గిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలోని కార్యాలయంలో తమ దరఖాస్తులు అందచేయాలని ఆయన అన్నారు. ఇతర వివరాలకు అకడమిక్ కోఆర్డినేటర్ ఎన్. శ్రీదేవి 9866829222 , ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ 9440447737 మెబైల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గణపయ్య పూజలో పాల్గొన్న లాల్ విజయ్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి మంగళవారం లాల్ విజయ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాలలో గణపతి నవరాత్రులను ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, బొజ్జ గణపయ్యకు తొమ్మిది రోజులు భక్తులు పవిత్రంగా పూజలు నిర్వహించి, భక్తిని చాటుకుంటారని తెలిపారు. మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి ప్రశాంత్, ఈ రాజ్ కుమార్, ఈ సందీప్ యాదవ్, రవితేజ, ఎల్ వినయ్, ఈ సాయికుమార్, ఎల్ హేమంత్, పి రవి, ఈ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి**

**★ పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) : ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చినస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆరుట్లలో వైఎస్సార్ 16 వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పాడిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, తలారి కృష్ణ, ఎండీ అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో వైయస్సార్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్0 2) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిలు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వైయస్సార్ హయాంలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. 108, 104 అంబులెన్స్ సేవలు, పేదలకు ఆరోగ్యశ్రీ, మహిళా గ్రూప్ సభ్యులకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు రుణమాఫీ, వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దివంగత రాజశేఖర్ రెడ్డి దేనని ఆయన కొనియాడారు. వైయస్సార్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దళపతి గౌడ్, మా నయ్య, జగన్, పర్వతాలు, మల్లయ్య, అనిత విజయ్, టోపీ ఖాదర్, కరీం, అంజన్ రెడ్డి, మహేష్, ఖలీల్, ఖాదర్, కుమార్ గౌడ్, కృష్ణ యాదవ్, కొండల్ రెడ్డి, ప్రసాద్, శ్రీను నాయక్, రహీం, రఫీ, కృష్ణారెడ్డి, శ్రీశైలం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విగ్నేశ్వర కాలనీ వినాయక మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) గణపతి నవరాత్రుల సందర్భంగా విగ్నేశ్వర కాలనీలో చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారులకు కూచిపూడి నేర్పిన గురువు శిరీష ముత్నూరు మాట్లాడుతూ. మన సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి అందించాలని సంకల్పంతో మయూరి డాన్స్ ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేశానన్నారు. తమ వద్ద శిక్షణ పొందిన చిన్నారులు పలు కార్యక్రమాల్లో ప్రదర్శన ఇచ్చారని తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శన ఇచ్చే విధంగా తీర్చిదిద్దామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): 2025%-%26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ (డే స్కాలర్) పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 21 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల షెడ్యూల్డ్ కులాల బాల%-%బాలికల నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన వివరించారు. అభ్యర్థులు జిల్లా వాస్తవ్యులు కావాలని, నివాసం, కులం, ఆదాయ ధృవపత్రాలు మీ%-%సేవ ద్వారా పొందాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000/- లోపు ఉండాలని తెలిపారు. ఒక్క కుటుంబం నుంచి ఒక్క విద్యార్థికే అవకాశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థి వయస్సు 01-06-2025 నాటికి 5 నుంచి 6 సంవత్సరాల మధ్యలో ఉండాలని తెలిపారు. సెప్టెంబర్ 3 నుంచి కలెక్టరేట్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు లభిస్తాయని, పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 5 సాయంత్రం 4 గంటలలోపు నేరుగా సమర్పించాలని సూచించారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని తెలిపారు. ప్రవేశాలు కల్పించే పాఠశాలలు: ఆర్ఎస్ ఉన్నత పాఠశాల (చింతల్), బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల (కుషాయిగూడ), బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల (కూకట్పల్లి), పద్మశ్రీ ఉన్నత పాఠశాల (బోడుప్పల్), నార్త్ సిటీ హై స్కూల్ (సూరారం), కృష్ణవేణి ఉన్నత పాఠశాల (మల్కాజిగిరి), శ్రీ విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల (తూముకుంట), శ్రీ సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల (జగద్గిరిగుట్ట). అభ్యర్థులు ఈ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ సూచించారు.

# కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు

## బీఆర్ఎస్ నాయకుల ధర్నా - కార్యకర్తలు పోలీస్ స్టేషన్ తరలింపు



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరితంగా రాజకీయ కక్ష సాధింపుతో మాజీ సీఎం కె. చంద్రశేఖర్ రావు మరియు మాజీ మంత్రి హరీష్ రావులపై సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ యొక్క కుటిల రాజకీయం బహిర్గతమవుతోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ప్రజల దృష్టిని మళ్లించడానికి కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. "కెసిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా నిలవవు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తారు" అని మేడ్చల్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజమల్లారెడ్డి హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని, అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ యాదవ్, రాజ మల్లారెడ్డి, యూనిస్ పాషా, చిన్నోళ్ల భాస్కర్, సుదర్శన్, గుంటి కుమార్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆశ సాధనకు కృషి చేయాలి : ఏఎంసి చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): వైఎస్ఆర్ ఆశ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ..,... ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, తూము వేణుగోపాల్ రావు, గుర్రం బస్వా రెడ్డి, కీసరి నర్సిములు ముదిరాజ్, జెర్రి పోతుల నర్సిములు, మల్లేష్ యాదవ్, కొమురయ్య యాదవ్, బండి రవి, కీసరి భాను చందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ రేషన్ కార్డు పంపిణీ





దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): దోమ మండల పరిధిలో ని మంగళవారం నాడు మల్లేపల్లి, దాదాపూర్, గుముడల్, దిర్సంపల్లి , అయినా పూర్,గ్రామలలో కొత్త రేషన్ రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిర్సంపల్లి గ్రామ పెద్దలు బాల్ రెడ్డి రామచంద్ర రెడ్డి ఈ. జయమ్మ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, అఖిల్, రషీద్, అబ్దుల్లా, సోహెల్. మల్లెపల్లి మాజీ సర్పంచ్ చెవ్వల చెన్న కిష్టయ్య ,దొడ్ల నర్సింలు, బోయిని శ్రీనివాస్, ఊరేనికి అంజయ్య, పంచాయితీ కార్యదర్శులు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు ఈ నెల 4న ప్రారంభం

### ఏదులాబాద్ ఘట్‌కేసర్ మండలంలోని టీఎస్‌డబ్ల్యుఆర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో నిర్వహణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్,02): మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు ఈ నెల 4న, ఘనంగా ప్రారంభమవుతున్నాయి. పాఠశాల విద్యాశాఖ%-%సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు ఏదులాబాద్ ఘట్‌కేసర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ లలిత కళల పాఠశాల (టీఎస్‌డబ్ల్యుఆర్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల) లో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి కళా ఉత్సవాల్లో విజేతలైన విద్యార్థులు తప్పనిసరిగా జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని, వారిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకుని సమయానికి హాజరు పరచాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయి కళా ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని, ఇక్కడ గెలుపొందినవారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబోతున్నారని ఐ. విజయ కుమారి వెల్లడించారు.

## వార్డుల వారీగా ఓటరు తుది జాబితా విడుదల



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 2): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేశారు. కొడంగల్ మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలు, 222 వార్డులు, 32,205 మంది ఓటర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌కు సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 2): కొడంగల్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దీపక్ శ్యామ్సన్‌ను వివిధ పార్టీల రాజకీయ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, మోహన్‌రావు, సయ్యద్ అంజద్, రమేశ్‌బాబు, డాక్టర్ నవాజ్, శంకర్‌నాయక్, మోహన్‌రావు, ఫయిమోద్దీన్, టీ.మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం



కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 2): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొడంగల్ ప్రభుత్వాసుపత్రి ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర ప్రియ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాకేత్, పూజ, సిబ్బంది మోహన్, గీత తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వైస్.ఆర్ వర్ధంతి



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్02)మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వై.యస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వంచారు.ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్,వస్ చైర్మన్ మల్లేశం,నాయకులు టి.సురేశ్, యు.రవిందర్,యు.నాగేశ్,యూత్ అధ్యక్షుడు జగదీశ్వర్, వినోద్‌శర్మ, సర్వేశ్వర్,నర్సింములుయాదవ్,తదతరులు మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడువాలనీ ఆయన ఆశయసాధనలోపే నేటి ప్రభుత్వం నడుస్తుందనీ,మాట మార్చనీ ,మడమ తింపని నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని వారు కొనియాడారు.

## రాజకీయ కక్షతోనే కేసిఆర్,పై కేసులు

### బిఆర్‌యస్ నాయకుల ధ్వజం



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్02)రాజకీయ కక్ష సాధంపు భాగంగానే మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పై కాంగ్రెస్ ప్రభుత్వంకక్ష సాధింపు కేసులు పెడుతున్నారనీ మర్పల్లి మండల బిఆర్‌యస్ నాయకులు ధ్వజమెత్తారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండు వరకువారు పెద్ద ఎత్తున ర్యాలి నిర్వయించారు. అనంతరం రొడ్డు పై బైటాయించారు.ఈసందర్బంగా నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పి.మదుకర్, మోహన్‌రెడ్డి, నాయబ్‌గౌ ,బి.రాచన్న డి.అశోక్,రమేశ్,రవి,అంజయ్య తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌యస్ పై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారనీ,కాళేశ్వరం పేరుతోఅభివృద్ది ఇచ్చిన హామిలను పక్క తోవకు తొక్కడం కోసమే కేసుల పేర్లు చెప్తుతున్నారనీ వారు దయ్యబట్టారు.

# మార్కెట్ కమిటీ నిధులతో రైతు బజార్ అభివృద్ధి

▶▶ రైతులు, వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం ▶▶ మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో రైతు బజారును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, బ్యాగరి రాములు అన్నారు. చేవెళ్ల రైతు బజార్‌ను మంగళవారం సందర్శించి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....చేవెళ్ల రైతుబజార్‌లో కూరగాయాలు, పండ్లు, పూలు విక్రయించే రైతులు, వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీ నిధులతో నీటి, కరెంట్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజారులో విక్రయాలు జరిపే రైతులు, వ్యాపారులకు ఏమైన సమస్యలుంటే తమకు తెలపాలని సూచించారు. రైతు బజారు అభివృద్ధిలో భాగస్వాములు కావాలనుకునే దాతలు ముందస్తుగా మార్కెట్ కమిటీ పాలకవర్గం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి మహేందర్, డైరెక్టర్లు సత్యనారాయణ, మల్లేష్, వెంకట్‌రెడ్డి, నరేందర్, సిబ్బంది వీరాచారి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా..? మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): కాళేశ్వరం ప్రాజెక్టు పైన మరియు కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగానల్ల వస్త్రాలు ధరించి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ... ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా బీజేఆర్ చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన కేసీఆర్ మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని



హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

# వినాయక పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02) వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... వినాయక ఉత్సవాలు విజయవంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతైన నదులు, చెరువుల్లోకి వెళ్ళవద్దని సూచించారు. యువత మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రత్యేకంగా తెలిపినారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ఈ వేడుకలు ఎంతగానో సహాయపడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సరోజా, ఆర్ఐ అంజాత్ పాషా, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బిఐ అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సుధీర్

**అర్కతలలో ఎస్బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 2): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. మంగళవారం నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎస్బిఐ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వారిక ప్రీమియం రూ.20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజ నాలు పొందవచ్చని తెలిపారు. పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మరియు రీకెవైసి సేవలను ఎస్బిఐ అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఆర్‌బిఐ ఎజిఎం తాన్య శర్మ, డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్, వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్, రమ్య, ఎల్డిఎం యాదగిరి, ఎంపిడిఓ, అనురాధ ఎజిఎం ఎస్‌ఎల్‌బిసి శ్రీహరి , నవాబ్‌పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ లతో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను తనిఖీ చేసిన పోలీసులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 2): కొందుర్గు మండల కేంద్రంలోని వినాయక మండపాలను స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో పోలీసులు మాట్లాడారు. వినాయక మండపాల దగ్గర కోత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, రాత్రి వెళల్లో నిర్వాహకుల్లో ఒక్కరైనా, మండపాల వద్ద నిద్రించాలని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ తీగల నుంచి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని 5 వినాయక మండపాలను డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేసినట్లు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.

# అన్నదానం పరబ్రహ్మ స్వరూపం



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): దానాలలో కెల్లా అన్నదానం పరబ్రహ్మ స్వరూపం. వినాయక నవరాత్రులు పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో దాతికింది కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన ప్రభువు అండేకార్ జానకిరామ్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# “సపోర్టింగ్ స్టాఫ్” ప్రొవిజనల్ జాబితా విడుదల

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇటీవల వెలువడిన నోటిఫికేషన్ ప్రకారం “సపోర్టింగ్ స్టాఫ్” పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితా అప్‌లోడ్ చేయబడినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ.ఉమా గౌరి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే, వాటిని అవసరమైన ఆధారపత్రాలతో కలిసి 03.09.2025 నుండి 04.09.2025 లోపు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల మధ్య మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు. అందరూ నిర్ణీత సమయంలో తమ అభ్యంతరాలు సమర్పించవలసిందిగా డాక్టర్ సీ. ఉమా గౌరి విజ్ఞప్తి చేశారు.

# వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగ నిలిచాడు

- దేశానికి రాజశేఖర్‌రెడ్డి ఆదర్శ పాయుడు
- రాజన్న ఒక్క సంతకంతో అందరి రైతులకు రుణమాఫీ
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి
- పెద్దేముల్, తట్టెపల్లిలో ఘనంగా రాజన్న వర్ధంతి









పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగ నిలిచారని ... దేశానికి ఆయన ఆదర్శ పాయుడని ... రాజశేఖర్‌రెడ్డి ఒక్క సంతకంతో ప్రతి రైతుకు రుణమాఫీ దక్కిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ,జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్, తట్టెపల్లితో పాటు పలు గ్రామాలల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు .ఆయన ఫోటోకు పూల దండలు వేసి వైఎస్ హమర్ హై అంటు అన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజన్న రాజ్యంలోనే గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు.స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి పాలనలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణ మాఫీ , ఉచిత విద్యుత్ , రెండు రుపాయలకు కిలో బియ్యం, అర్హులందరికి రేషన్‌కార్డులు కల్పించిన ఘనత మహనీయుడిదే అన్నారు. రైతు సంక్షేమానికి మార్గ దర్శిగా ఆరోగ్య శ్రీ ,జలయజ్ఞం వంటి పథకాల ద్వార పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగ నిలిచారన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలల్లో దేశానికి రాజశేఖర్‌రెడ్డి ఆదర్శంగా నిలిచాడన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకోని అభివృద్ధిలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హయంలో తాండూరు నియోజక వ ర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్‌రియాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ మహిళ అధ్యక్షురాలు శోభరాణి, కోటపల్లి ఏఎంసీ చైర్మన్ బుజ్జమ్మ, కోటపల్లి, తట్టెపల్లి సహకార సంఘం డైరక్టర్‌లు ప్వరి మల్లెశం, కోహీర్ రవి శంకర్,తట్టెపల్లి మాజీ ఎంపీటీసీ శంకర్, తట్టెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, మండల నాయకులు కిష్టప్ప, మీనాజ్, నాగిరెడ్డి, ఫయాజ్, కోళ్ల గోపాల్, మల్లెశం, షబీర్, జమాల్, అరవింద్, చెట్లమీది రాజు, వెంకట్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# కొడంగల్ మెడికల్ కళాశాలకు గ్రీన్ సిగ్నల్

**మెడికల్ కళాశాల మంజూర్‌తో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

కొడంగల్, సెప్టెంబరు 2 (మేజర్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మెడికల్ కళాశాలకు నేషనల్ మెడికల్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 యంబీబీఎస్ సీట్లతో కళాశాలకు అనుమతులిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది నుంచే కళాశాల ప్రారంభం కానుంది. ప్రభుత్వ ప్రత్యేక చొరవతో స్థానికత వివాదం తొలగడంతో అడ్మిషన్‌ల ప్రక్రియకు మార్గం సుగమమైంది. దీంతో తెలంగాణలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో యంబీబీఎస్ సీట్ల సంఖ్య 4,100కు చేరింది. సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యమిస్తుండగా తాజాగా మెడికల్ కళాశాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు షాదీఖానా (ఉర్దూ ఘర్)కు శంకుస్థాపన

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 2): కొడంగల్ పట్టణంలో నూతన షాదీఖానా (ఉర్దూ ఘర్) నిర్మాణానికి బుధవారం నిర్వహించే శంకుస్థాపనకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి హాజరు కానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పట్టణాధ్యక్షుడు నయీమ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నూతన షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేయడంతో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు శంకుస్థాపన నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హాజరు కానున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**

బొంరాస్‌పేట్ / దుద్యాల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 2) : బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లో బుధవారం నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి హాజరు కానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లిలో మాడల్ అంగన్‌వాడీ భవనం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభోత్సవం, దుద్యాల మండలంలోని హకీంపేట్‌లో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం, కోస్గి, తుంకిమెట్ల పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి దుద్యాల్ వరకు డబుల్ రోడ్డుకు భూమి పూజ, గౌరారంలో మాడల్ అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# ప్రజాప్రభూత్వ హాయంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

- స్పీకర్.జి.ప్రసాద్‌కుమార్
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- అర్హులైన ప్రతి వారికి పథకాలు

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు02)ప్రజాప్రభూత్వం ఆహయంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని,అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ పక్క గృహాలుమోదలగు ప్రభూత్వ పథకాలు నిరంతరంగా మంజూరి చేస్తామని.ఎవ్వరు నిరాశకు గురి కావద్దని అర్హులైన ప్రతి వారు తమకు ఏమి కావాలో ధరఖాస్తు చేసుకుంటే చాలు ప్రభూత్వ అధికారులు విచారన చేసి ఆ యా పథకాలను మంజూరి చేస్తామని ఆయనతెలిపారు.మర్పల్లి మండలంలోని మార్కేట్ యార్డులో శనివారం కొత్తరేషన్ కార్డుల పంపిణికార్యక్రమంలో స్పీకర్ ముఖ్య అథిథిగా పాల్గోని ప్రసంగించారు. మర్పల్లి మండలానికివెయ్య రేషన్ కార్డుల కొరకు అప్రువల్ వచ్చిందని ఇప్పుడే కాకుండా కాంగ్రెస్ హాయంలలో ప్రజాసంక్షేమ పథకాలు నిరంతరంగా మంజూరి జరుగు తాయని ఆయన తెలిపారు.పేదల సంక్షేమము, రైతుల అభివృద్దే ప్రజాప్రభూత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.నియేజక వర్గానికి అత్యదిక నిధులు మంజూరి జరుగుతున్నాయని.కాంగ్రెస్‌ప్రభూత్వ ఆయంలో సంక్షేమం అభివృద్ది రెండు పాల్లలో జరుగుతుందని ఆయన తెలిపారు.చెరువల అభివృద్ది కొరకు కొటాల్ది రూపాయలు మంజూరి జరుగుతున్నాయని కొట్‌పల్లి ప్రాజెక్టుకు 90 కొట్ల రూపాయలు మంజూరి చేసి 9 వేల ఎకరాలకుసాగునీటి సౌకర్యం కలించడం జరిగిందని తెలిపారు.కొట్‌పల్లిని పర్యాటక కేంద్రంగా ఎంతో అభివృద్ది చేస్తానని ఆయన తెలిపారు. ఈకార్య్యరమంలో అధికారులు తహాశిల్దార్ పురుశోత్తం,ఎంపిడిఓ రాజారాం,ఎఇఓ అంజయ్య,కార్యదర్శీ లక్ష్మీకాంత్, ఆర్ఐ మాధవరెడ్డి,మార్కేట్‌చైర్మన్ మహెందర్‌రెడ్డి,వౌస్‌చైర్మన్ మల్లేశ్‌యాదవ్,పారీటఅధ్యక్షుడు సురేశ్‌యాదవ్,నాయకులు క్రిష్ణారెడ్డి,రాములు యాదవ్‌రఫి, గణేష్, ఫన్సీశేఖర్‌యాదవ్,ఖలీమొద్దీన్,తదితరులు పాల్గోన్నారు.యూత అధ్యక్షుడు జగదీశ్వర్,తన యూత్‌కార్యకర్తలతో బారిగా తరలి వచ్చారు.

# బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు




పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)ః బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు మందుస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి ప్రసాద్ అన్నారు.మంగళవారం తాండూరు నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలోధర్నా కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. దీంతో పెద్దేముల్ పోలీసులు ఉదయం ముందస్తుగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాకలి రంగయ్య, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మామిండ్ల వెంకటయ్య, పార్టీ నాయకులు మాధవరెడ్డి, బండ్ల రఘు, సాకలి రాములు, నర్సిములు, గేల్,శివ, బైండ్ల ఎల్లప్ప, మహేందర్, మల్లెశంలతో పాటు పలువురిని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని పలువురు డిమాండ్ చేశారు.అనంతరం వారిని వదిలేశారు.

# కాంగ్రెస్,బీజేపీలవి కుమ్మక్కు రాజకీయాలు

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి**





ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 2):తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్రలతో కాంగ్రెస్,బీజేపీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికారాబాద్ నుండి తాండూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంను బీజేపీ ఉల్లంఘిస్తుందని రాహుల్ గాంధీ ఉద్యమాలు చేస్తుంటే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అదే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని అన్నారు. సీబీఐ.ఈడీ,ఐటీ శాఖలు ప్రధాని నరేంద్రమోడి జేబు సంస్థలు అని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐకు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న కాగ్ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదని పేర్కొంటే.. తెలంగాణలో పీసీ ఘోస్ కమిషన్ ఏర్పాటు చేసిందని, అందులో కూడా ఏమి లేదని తెలిసి.. సీబీఐకి అప్పగిస్తామని కొత్త కుట్రకు పూనుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 13 జిల్లాల ప్రజలు, రైతులు తాగునీరు, సాగునీరు పొంది సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సీబీఐకి వెళ్లి ఏం సాధించుకుంటారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.14 ఏండ్లు పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీపై పిచ్చి ప్రయత్నాలు ఫలించలేవని,భయం ఎరుగుని బీఆర్ఎస్ పార్టీని ఏం చేయలేరని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటడం ఖాయమన్నారు.కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజగుప్త,పోటరి చెన్నయ్య, టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మహిళల ఆందోళన



యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 02) మండలం పరిధిలోని చేన్నారం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు ఖాళీబిందెలతో గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు.వారం రోజుల నుండి మంచినీళ్లు రావడం లేదన్నారు.తాగునీటి సరఫరా చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు.కనీసం తాగడానికి కూడా నీరులేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పక్క వీధుల్లోకి వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

★వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న దేవ భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేవ భాస్కర్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం దేవ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి మహేశ్వరం మండలం చిన్న తూప్రాన్, పెద్దమ్మ తండా, తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్, హర్షగూడ ప్రాంతాలలో పలు వినాయక మండపాల వద్ద ప్రతిష్టించిన గణనాథులను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగళ్ల యాదయ్య, సమత ప్రకాష్, యూసుఫ్ ఖాద్రి, గొల్లూరు రాజు, రాజు నాయక్, శ్రీకాంత్, ప్రకాష్, దంతోజు నరసింహ చారి, ప్రసాద్, పాండు నాయక్, శ్రీను నాయక్, వీరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం మృతి చెందిన మంగలి సత్తమ్మ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ వారి తండ్రి విశాల(శ్రావణ్‌రెడ్డి రూ.5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ.5 వేలు, ఆర్థిక సహాయం అందజేసి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణగౌడ్, వై.శ్రీకాంత్‌రెడ్డి, మంచె వెంకటయ్య, కె.శ్రీకాంత్‌రెడ్డి, రొయ్యల అంజయ్య, ఎద్మ సురేందర్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి, మంగలి రామస్వామి, రాములు, బాల్‌రాజ్, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ ఫోటో ఓటర్ లిస్టు విడుదల



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): కేశంపేట మండలంలోని గ్రామాల ఫైనల్ ఫోటో ఓటర్ లిస్టును మంగళవారం అధికారులు విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా ఓటర్ల నుంచి మార్పులు, చేర్పులతో పాటు మరణించిన వారి ఓట్ల తొలగింపు పూర్తవడంతో ఫైనల్ ఓటర్ లిస్టును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపిఓ కిష్టయ్య, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్నదానం... మహాదానం

★గణనాధుని పూజలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మయ్య



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):గణపతి మండపాల వద్ద నిర్వహించే అన్నదానం మహాదానంతో సమానమని పహాడీ షరీఫ్ ఎస్ ఐ లక్ష్మయ్య అన్నారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19వ వార్డు మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ ఆధ్వర్యంలో యువ మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన వినాయకుడిని సోమవారం పహాడీ షరీఫ్ ఎస్ఐ లక్ష్మయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినాయక మండపాలలో అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరు కున్నారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల భవిష్యత్తు కోసమే కాళేశ్వరం: బిఆర్ఎస్ నాయకులు

జల్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల భవిష్యత్తు కోసమే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. కాళేశ్వరం ఓ మహత్తరమైన ప్రాజెక్ట్ అని, తెలంగాణ రైతాంగానికి నీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో నిర్మించబడిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, తెలంగాణ రైతుల జీవనోపాధి మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై, కేసిఆర్ పై చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ కక్ష సాధింపుతో, రాష్ట్ర ప్రజల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, జల్ పల్లి మున్సిపాలిటీలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ లడ్డూ దక్కించుకున్న మైనార్టీ విద్యార్థి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లలోని శ్రీచైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఆలూర్ గ్రామానికి చెందిన మైనార్టీ విద్యార్థి సయ్యద్ అత్తార్ రూ.26వేలకు దక్కించుకున్నారు. చిన్న వయస్సులోనే మతసామరస్యానికి అతీతంగా ప్రాముఖ్యతను చాటారని, దైవ భక్తిలో అందరూ సమానమేనని విద్యార్థి సయ్యద్ అత్తార్ నిరూపించారని ప్రిన్సిపల్ శేఖర్ తెలిపారు. వినాయక లడ్డూ దక్కించుకున్న మైనార్టీ విద్యార్థి, కుటుంబ సభ్యులపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. విద్యార్థి సయ్యద్ అత్తార్ చేవెళ్ల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు, జాతీయ విద్యారత్న అవార్డు గ్రహీత సయ్యద్ బాసిద్(బాబర్) తనయుడు కావడం విశేషం. తండ్రి బాటలో తనయుడు కులమతాలకతీతంగా నడుచుకోవడంతో పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్, క్రాంతి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ....విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐ అప్పగించడంపై నిరసన తెలిపిన బిజెఎంసి బిఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02)బిఆర్ఎస్ పార్టీ అధినేత బంగారు తెలంగాణ సాధన కొరకు కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు నీరునందిస్తే అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై సిబిఐ విచారణ చేపట్టాలని తీర్మానించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ సర్కిల్లో రావులకోళ్ల నాగరాజ్ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ గంగాని రవికుమార్, గాజుల చంద్రశేఖర్ , వెంకటేష్, శాంతి నాయక్, సుధాకర్ గౌడ్, సామెల్, వెంకటేష్ , రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్, కీర్తి కాంత్, మహేందర్, పెంటయ్య యాదవ్, మాధవి, సందీప్, స్వర్ణ ,సుగుణ, రాధిక, పి గోవర్ధన్ రెడ్డి, ఇస్మాయిల్,ఇమ్ము , మాలిక్, జీలకర్ర అశోక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02 ): విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షం తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి ఆకాంక్షించారు.ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15వ వార్డు ఉదయ్ నగర్ కాలనీలో సిద్ది వినాయక గణేష్ ఉత్సవ కమిటీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారితో పాటు సీఐ జానకి రామ్ రెడ్డి, ఎస్సై లు వెంకటేష్, సీతారాం రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఉదయ్ నగర్ కాలనీ, శ్రీ సిద్ది వినాయక గణేష్ ఉత్సవ కమిటీ కార్య నిర్వహణ అధ్యక్షులు జెనిగల. జంగమ్మ -యాదగిరి యాదవ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో ఆచారి హాజరై భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, మాజీ కౌన్సిలర్స్ ఝాన్సీ శేఖర్, నాగిళ్ళ సురేష్, గన్నోజు గోవర్ధన్, వడ్డే రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, బొద్దుపల్లి శివ, చంద్రమౌళి రచ్చ, అబ్బాస్, సోమరాజు, యాదగిరి, రవితేజ నాయకులు కార్యకర్తలు మహిళా భక్తులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): జల్ పల్లి పురపాలక పరిధి, శ్రీరామ కాలనీలో శ్రీ సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్య పూజలో పాల్గొన్న భక్తులు.

సూర్య
www.suryaa.com

బుధవారం
3 సెప్టెంబర్ 2025

# బుయ్యని బ్రదర్స్ పై ఆరోపణాలు చేస్తే ఖబర్దార్

▶▶ ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే ఆరోపణాలు సరికాదు

▶▶ ప్రజాసేవల్లో ముందున్న ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డిపై ఆరోపణాలు నిరాధారం

▶▶ కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే బిఆర్ఎస్ నేతలు రోడ్డు మీద తిరిగారు

▶▶ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి




యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 02) తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని యాలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి నిరుద్యోగులకు రైతులకు రుణమాఫీ చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాస్ రెడ్డిపై ఆధారాలు లేకుండా ఆరోపణాలు చేయడం తగ్గదు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తాండూరు గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల కోసం ఉద్యోగ మేళా ఏటీసీ అడ్వాన్స్ టెక్నాలజీతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వివిధ కార్పోరేటు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జరిగింది అన్నారు,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు ఆర్బిఎల్ఓ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి చేసిన విమర్శలు చేయడంపై తీవ్రంగా ఖండించారు,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత గ్యాస్, 200 యూనిట్ల కరెంటు,ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదా అని అన్నారు,కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుంది,అభివృద్ధి కోసం ఇసుక మట్టి కావాలి అన్నారు తాండూరు అభివృద్ధిని ఓర్వలేక విమర్శ చేయడం, తగ్గదు బుయాని శ్రీనివాస్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు అంటగట్టడం సరికాదు ఇసుక ఎర్రమట్టి కన్ను సైకల్లో నడుస్తుంది అనడం అబద్ధం అన్నారు,నీకు ధైర్యం ఉంటే ఆధారాలతో చూపించాలని తెలియజేశారు,శ్రీనివాస్ రెడ్డి నిత్యం ప్రజాసేవకై పేదల పక్షపాతిగా వారికి ఈ వివిధ రూపకంలో సహాయం అందించడం దిట్ట అన్నారు మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 700 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే నిలిచారు, ఇంత పెద్ద చరిత్ర ఎమ్మెల్యేకు దక్కిందని అన్నారు గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు లేక ఎంతో ఇబ్బందికి నిరుపేద కుటుంబాలు రోడ్నపడ్డాయి అన్నారు,ఈ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలని సంకల్పంతో వాటితో పాటు ఆరోగ్యశ్రీ కార్డులు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు అనంతరం ఈ రాష్ట్రంలో లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సన్న బియ్యంతో ఆకలి తీర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు,స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఎస్సీ రిజర్వేషన్ కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వంకి దక్కింది అన్నారు,బుయ్యాని శ్రీనివాస్ రెడ్డిపై లేని పోనీ ఆరోపణలు చేస్తే ఖబర్దార్ షాడో ఎమ్మెల్యేగా శ్రీనివాస్ రెడ్డి అండదండలతో అక్రమలు జరుగుతున్నాయని అనడంతో వాళ్లకు ధైర్యం ఉంటే రుజువు చేయాలి అన్నారు శ్రీనివాస్ రెడ్డి పై చేసిన ఆరోపణలను తక్షణమే విరమించుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ శ్రీధర్,కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం,మాజీ మండల అధ్యక్షులు భీమయ్య,హన్మంత్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, యువ నాయకులు మహిపాల్ కలాల్ చంద్రశేఖర్ గౌడ్,వికాస్ జోషి అగ్గనూరు వెంకట్ తదితరులు పాల్గొన్నారు,

# బీడువారిన భూముల్లో సైతం నీళ్లు పారించిన ఘనుడు కేసీఆర్...

▶▶ మండుటెండల్లో మత్తల్లు తొక్కిన చెరువులు

▶▶ కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోంది.

▶▶ జలబంధు కేసీఆర్ పై సిబిఐ కేసు సిగ్గుచేటు...

▶▶ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన అపర భగీరదుడు కేసీఆర్..

▶▶ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ శ్రేణులు

▶▶ పీర్జాదిగూడ లో నిరసన రాస్తారోకో..

▶▶ కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్కుతున్న విషాన్ని యావత్ తెలంగాణ సమాజం గమనిస్తోంది







మేడిపల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):బీడు వారిన భూముల్లో సైతం నీళ్లు పారించిన అపర భగీరధుడు కేసీఆర్ అని,తెలంగాణ రైతుల కన్నీళ్లు తుడిచేందుకే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి ఫలితంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏర్పడిందని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లుదొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి నాయకులతో కలిసి నిరసన లో పాల్గొని నల్ల బ్యాడ్జ్ లు ధరించి రాస్తా రోఖో చేపట్టి బీడు భూముల్లో నీళ్లు పారించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన అపర భగీరదుడు కేసీఆర్ పై సీబీఐ కేసులా..? సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేస్తూ బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ..సమైక్య ఆంధ్ర రాష్ట్ర పాలనలో 60 ఏళ్లపాటు తెలంగాణ రైతులు, రైతు కూలీలు పడిన కష్టాలు వర్ణనాతీతమని నేతలు గుర్తుచేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో నూతన సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని తెలిపారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం కోసం కేసీఆర్ రేయింబవాళ్లు శ్రమించారని, దీని వలన లక్షలాది రైతులకు నీరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేసీఆర్‌ను బద్నాం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్కుతున్న విషాన్ని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, బాలరాజు, యాసారం శ్రీనివాస్, గడీల జగన్ రెడ్డి, నాయకులు వరికల శ్రీనివాస్,కోనేటి వెంకట్, కిరణ్ నాయక్, పింగళి జోగిరెడ్డి, సతీష్,వెంకట్, అమర్ పటేల్, బత్తుల కిరణ్, శంకర్ రావు, పాశం నరేందర్, జగన్నాథం, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలి : జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్







వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

## మోమిన్ పేటలో బిఆర్ఎస్ నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును సిబిఐకి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బాని వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం
మోమిన్ పేట మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, హరి శంకర్, శ్రీరాములు, అంజయ్య, సాయన్న, మల్లయ్య, కాశీరాం, అనంతయ్య, ఎంపీటీసీలు కుశాల్ కుమార్, శివ, మండల యూత్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మైబూబ్ అలీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు ఖలేద్, లక్ష్మయ్య, మైపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, మహేందర్, రాజు, సందీప్, పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు ఘనమైన నివాళులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 02): ప్రజల గుండెల్లో నిలిచిన మహానాయకుడు, పూర్వపు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి అని టీపీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ కృష్ణనాయక్,మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు కొనియాడారు. వైఎస్ఆర్ 16 వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మండల యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్‌ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ..రాజశేఖర్‌రెడ్డి బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని, రైతుల నుండి సామాన్య ప్రజానికం వరకు సేవలు అందించిన జనహృదయ నేతని గుర్తుచేసుకున్నారు. 104,108, వాహనం ప్రవేశపెట్టి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారని,విద్యార్థులకు ఫీజురీయంబర్స్‌మెంట్ అందిచి పేద విద్యార్థులుకు ఉన్నత చదువులు చదువు కోవడానికి వీలు కల్పించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల మనస్సులో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహేష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లేష్,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొడ పాండు, మాజీ సర్పంచ్ ఆనేగౌని దేవిపాండు గౌడ్, ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మైనార్టీ మాజీ చైర్మన్ సయ్యద్ అజీజ్,బీసీ సెల్ అధ్యక్షుడు జగన్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, బుక్క పాండురంగారెడ్డి, మోటి రమేష్, గాదే కుమార్, వరికుప్పల బాబు, శ్రీకాంత్‌రెడ్డి, జగదీష్, కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, నవీన్ కుమార్, ఫయాజ్, ఎడ్ల కృష్ణ,వెంకటరమణ, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ దుకాణ సముదాయ టెండర్ గడువు ఈనెల 10 వరకు పొడిగింపు ఏఎంసీ చైర్పర్సన్ యాట గీత నరసింహ, కార్యదర్శి పి శ్రీనివాసరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02 ): ఆమనగల్లు మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణాలు అద్దెకు తీసుకునేవారు ఈనెల 10 వ తేది లోపు టెండర్ లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అవసాహికులు సద్వినియం చేసుకొని లబ్ధి పొందాలని వారు కోరారు. మిగతా వివరాలకు ఆమనగల్లు మార్కెట్ యార్డ్ కార్యాలయంలో సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్0 2) : ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ పట్టణంలోని సురసముద్రం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట స్థానిక సిఐ వి. జానకి రామ్ రెడ్డి, ఎస్ఐ బి. వెంకటేష్ నిమజ్జనానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి వారికి వివరించారు.



గండిపేట్, న్యూస్ ( సెప్టెంబర్ 01) విగ్నేశ్వర కాలనీ వినాయక మండపంలో కూచిపూడి నృత్యం చేస్తూ గణనాధుని ఆరాధిస్తున్న చిన్నారి.

## 26న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలు

**ఈ మహాసభలను విజయవంతం చేయాలి నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్**







శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ఈనెల 26న జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. యూనియన్ డివిజన్ కార్యదర్శి ఇలిటం బుచ్చన్న గత సమావేశాల నుంచి నేటి వరకు జరిగిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యుల అందరి అభిప్రాయాలు తీసుకుని జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ సభ్యులందరూ హోదాలతో సంబంధం లేకుండా మహాసభలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ మూడవ మహాసభలు మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కమిటీ సూచించిన విధంగా రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ సభ్యులు ముందుకు కదలాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జర్నలిస్టులకు ప్రభుత్వాలు చేసిన లబ్ధి ఏమీ లేదన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, ఉద్యోగ భద్రత వృత్తి గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఏ. గోపాల్ మాట్లాడుతూ చర్చించిన అంశాలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కె. యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, , ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ , సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాచమల్ల జ్ఞానేశ్వర్, పి. విక్రమ్ కుమార్ , విజయ్ కుమార్, పి. శ్రీకాంత్ గౌడ్ , సుధీర్ కుమార్, కిట్టు ప్రసాద్, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

**★కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 02): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని అగర్‌మియాగూడలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రోత్సాహంతో ప్రత్యేక నిధులు నుండి 5 లక్షల విలువగల 80 ఎల్‌ఈడీ వీది ధీపాలు అందించడం జరిగింది.మంగళవారం నాయకులు ప్రారంభిస్తూ... రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. లైట్స్ అందించడం ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి శ్రీధర్ బాబు, కెఎల్‌ఆర్‌లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఈర్లపల్లి దిలీప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, జి.వెంకట్‌రెడ్డి, సీహెచ్. రవీందర్, రమేష్, విష్ణు,శ్రీకాంత్,పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న కందూకురుకు మంద కృష్ణ మాదిగ రాక



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు2): ఈ నెల 8న మందకృష్ణ మాదిగ రానున్నట్లు బక్కని రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలం కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్‌లో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ... కందుకూరు మండలానికి 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని అన్నారు. వికలాంగులు 6000. వృద్దులు 4000. వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నివసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్దులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాంగులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ, వర్కల కుమార్ మాదిగ, పెండ్యాల మల్లేష్ మాదిగ, యాదయ్య మాదిగ, విజయ్ మాదిగ, సురేష్ మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నీరడి స్వామి



గండిపేట్, న్యూస్ ( సెప్టెంబర్ 01)నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నీరడి స్వామి, ఉపాధ్యక్షుడిగా గంగుల దేవేందర్ ను సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. సంఘ సభ్యులందరి సహకారంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షుడు స్వామి.

# చిల్లర మాటలతో కాదు అభివృద్ధితోనే ప్రజల విశ్వాసం వస్తుంది

**-తాండూర్ అభివృద్ధి కోసం సలహాలు ఇవ్వండి -ఆధారాలు లేకుండా ఆరోపణాలు చేస్తే ఖబర్దార్ -యువ నాయకులు వికాస్ జోషి**



యాలాల మేజర్ న్యూస్: (సెప్టెంబర్ 02) తాండూరులో జరుగుతున్న అభివృద్ధి చూడాలంటే గులాబీ పార్టీ నేతలు మత్తు వీడి చూడాలని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు వికాష్ జోషి అన్నారు,బీఆర్ఎస్ పార్టీ నేతలు బుయ్యని కుటుంబంపై చేసిన ఆరోపణల ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతం అభివృద్ధి చూడండి లేకపోతే ప్రజలకు,తాండూరు నియోజకవర్గానికి ఉపయోగకరమైన సలహాలు ఇవ్వండి.ఇసుక,ఎర్ర మట్టి తవ్వకాలు ఎలాంటి అక్రమం కావు.ప్రభుత్వ అనుమతులతో,డీడీ పేమెంట్ ద్వారా పూర్తిగా లీగల్‌గా జరుగుతున్నాయి.దాంతో పాటు ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల ఆదాయం చేరుతోంది.షాడో ఎమ్మెల్యే సెకండ్ ఎమ్మెల్యే అంటూ మాట్లాడటం అర్థరహితం.ప్రజా పాలనలో అందరూ ఎమ్మెల్యేలే,అందరూ ప్రజాసేవకులే అభివృద్ధి కోసం ఎవరినైనా కలవడం, విన్నపించడం సహజం దాన్ని తప్పుగా చూపించి బురద జల్లే ప్రయత్నం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు బిఆర్ఎస్ నాయకులు ముందుగా మత్తు నుంచి బయటపడాలి అదే ఫామ్ హౌస్ వేదికల నుండి అదే పాత మాటలు అదే చెల్లని ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక ఫలించవు. ప్రజలను మరచి అహంకారంతో మాట్లాడడం మానుకోవాలి బుయ్యని కుటుంబ సభ్యులు ఈ రోజు మాత్రమే రాజకీయాల్లోకి వచ్చిన వారు కాదు.ప్రజాసేవలో దేశ సేవలో నిస్వార్థంగా కృషి చేస్తున్న విషయం తెలుసుకోండి అజ్ఞానంతో చిల్లర ఆరోపణలు చేయడం మంచిది కాదు అని తెలిపారు.

# ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వైయస్సార్

★ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02):ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో అనంతరం అల్మాస్గూడ వైయస్సార్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసులో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన చేపట్టిన ప్రజాకర్షణ పథకాలు రైతుల పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం ఆరోగ్యశ్రీ 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచేలా చేశాయని అన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, విచార్ విబాగ్ ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గారి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్, గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కె శ్రీనివాస్,నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవిందరెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వైయస్సార్ అభిమానులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల పేరిట కాలయాపన చేస్తుంది

శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కమీషన్లు పేరిట కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలను తుంగతో తొక్కుతూ ప్రజలను మభ్యపెపెడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం ఈ ప్రాజెక్టుపై ప్రపంచ దేశాలు హర్షిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కాళేశ్వరం అవినీతికి గురైంది అంటూ గోష్ కమిషన్ ఏర్పాటు చేసి అందులో అసెంబ్లీలో దానిపై చర్చ కొనసాగించకుండా సిబిఐ కి బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కెటిఆర్ గారి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి కార్తిక్ రెడ్డి గారి పిలుపుమేరకు ఈరోజు శంషాబాద్ మండలం పార్టీ అధ్యక్షుడు మ%శీ%చర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి సతీష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ కొనమల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, యువజన నాయకులు వీర చారి, మహిళా నాయకురాలు మాడపాటి పరమేశ్వరి నరేందర్, సీనియర్ నాయకులు రాజా శేఖర్ గౌడ్,శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి , కాటి మురళి, పరందములు, అనంతయ్య, గుంటి చరణ్, లాల్ సింగ్, వివిధ గ్రామాల అధ్యక్షులు కుమ్మరి నరసింహ, జిల్లా వెంకటేష్ ముదిరాజ్ , రమేష్ గౌడ్, గిరి గౌడ్ , అర్జున్, ఎం కృష్ణ, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్, శేఖర్, రవి, బ్రహ్మం తోపాటు సుమారు 150 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు జరిగింది.

## బాలాపూర్ మహా గణనాథుడి దర్శనానికి రాష్ట్ర కాంగ్రెస్ నేతలు





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02): తెలంగాణ రాష్ట్రంలో గణనాథుని ప్రసాదం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ మహా గణనాథుని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌లో ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని మంగళవారం పలువురు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై ఆ మహాదేవ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. విచ్చేసిన ప్రముఖులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి, మత్స్య సహకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మహా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని వారిని ఉత్సవ సమితి సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆ మహాదేవ గణనాథుని లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం నాయకులు బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాల్లోని గణేశులను కూడ దర్శించుకున్నారు.

## ప్రజలలో పెరుగుతున్న ఆధ్యాత్మికతకు, గణేశ ఉత్సవాలు నిదర్శనం

★ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్





బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 02):ప్రజలలో పెరుగుతున్న ఆధ్యాత్మికత భావనకు ఇప్పుడు జరుగుతున్న వినాయక ఉత్సవాలే నిదర్శనమని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్, రాజరాజేశ్వరి కాలనీలో బాణాల దేవేందర్ జిల్లెలగూడ నిఖిల్ సింగ్ ఏర్పాటు చేసిన వినాయక పలు మండపాలను బిజెపి జిల్లా అధ్యక్షులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పిల్లల నుండి యువత, యువత నుండి పెద్దల వరకు ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తున్న పండుగలు ప్రతికలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంటెస్టెడ్ శాసనసభ్యులు అందేల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి మహేశ్వరం ఉత్సవ సమితి కన్వీనర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ కోడూరు సోమేశ్వర్, మీర్ పేట్ ఉత్సవ సమితి అధ్యక్షులు చిల్లంపల్లి రాజశేఖర్, మీర్ పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి బిజెపి మీర్ పేట్ ప్రధాన కార్యదర్శి ధ్యాసని తిరుపతిరెడ్డి, మీర్ పేట్ 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్, శూల ప్రభాకర్, ఉత్సవ సమితి సభ్యులు బి కాశీనాథ్ యాదవ్, జగన్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, శ్యాంసుందర్, బొజ్జ పరమేష్,దామోదర్ రెడ్డి, మల్లికార్జున్,ప్రసాద్, రామ్ గోపాల్,రంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కార్తీక్ సాగర్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,తదితరులు వినాయకుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జేటీఓ ఓపెన్ యూనివ ర్సిటీ రిజిస్ట్రార్‌గా డా.కే.రూపేష్ బాబు!!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :జీవా థియోలాంజికల్ ఓపెన్ యానివర్సిటీ,చెన్నై( జీవా ఎడ్యు కేషనల్ రీసెర్చ్ ఛారి టబుల్ ఫౌండేషన్) కు అనుబంధం)కు రిజిస్ట్రార్‌గా డా.కండ్లగుంటి రూపేష్‌బాబు(తాడే పల్లి). ఈ పదవి మూడేళ్ళపాటు ఉంటుం దని జేటీఓ-వీసీ ఎం. ఝాన్సీరాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరి శ్రమలు అభివృద్ధి సాధికారత సంస్థ వైస్‌ప్రెసిడెంట్‌గా డా.రూపేష్ బాబు బాధ్యతలు నిర్వహిస్తున్నారు .రిజిస్ట్రార్ పదవి ఏపీలో యువత కు విద్యాభివృద్ధికి, వృత్తినైపుణ్యానికి దోహదపడగలదని డా.రూపేష్ హర్షం వ్యక్తం చేసారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు.తాను చేస్తున్న సామాజిక సేవలను విద్యాసేవలను గుర్తించి తనకు రిజిస్ట్రార్‌గా అవకాశం కల్పించడం పట్ల రూపేష్ ఆనందం వ్యక్తం చేసారు.

# కుంకుమార్చన.. !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఓ మై ఫ్రెండ్ గణేష్ యూత్ అసోసియేషన్ అశోక్ నగర్ స్ట్రీట్ నెంబర్ 10 లో జరిగిన కుంకుమ అర్చన ఆర్గనైజర్ తొడుపు నూరి రవీందర్ గుప్తా వేణు రోహిత్ మహేష్ సాయి ప్రణీత్ సాయిరాం సమీర్ షణ్ముఖ మహేష్ మోని మొదలగు వారు పూజలో పాల్గొనడం జరిగింది.